

# ఎల్లో సింగం

YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 290 | పేజీలు 11 | వెల 4/- | బుధవారం 8 అక్టోబర్ 2025


# తెలంగాణ టీడీపీకి కొత్త ఊపిరి

## - నేతలతో చంద్రబాబు కీలక సమావేశం





- పార్టీ నిర్మాణంపై దిశానిర్దేశం చేసిన జాతీయ అధ్యక్షుడు
- రాష్ట్ర అధ్యక్షుడి నియామకం, కమిటీల రూపకల్పనపై చర్చ
- పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని చంద్రబాబు సూచన
- 1.78 లక్షల సభ్యత్వాలు

### నమోదయ్యాయని నేతల నివేదిక

**అమరావతి, అక్టోబర్ 7(ఎల్లో సింగం):** తెలంగాణ తెలుగుదేశం నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలతో సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు సమావేశం అయ్యారు. సుదీర్ఘ కాలం తరువాత చంద్రబాబుతో తెలంగాణ తెలుగుదేశం నేతలు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుని ఎంపిక, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. ఇప్పటికే కసరత్తు పూర్తియిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షునితో పాటు స్టేట్ కమిటీ నియమించాలన్న అంశంపైనా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వం చేసినట్లు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందిస్తే....గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీలో యాక్టివ్ గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుని నియామకం ఆలస్యం అయ్యేటట్లు అయితే...ఈ లోపు ముఖ్య నాయకులతో కలిపి రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు...కమిటీల నియామకం పూర్తి చేసుకుని పార్టీ యాక్టివిటీ పెంచాలని సూచించారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇచ్చేవారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## చంద్రగిరిలో టీడీపీ నేత కుటుంబానికి మంత్రి లోకేష్ పరామర్శ

- పల్లినేని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లోకేష్
- చిత్రపటానికి పూలమాల వేసి నివాళి
- కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- సేవలు చిరస్మరణీయమని వ్యాఖ్యానించిన లోకేష్

**చంద్రగిరి, అక్టోబర్ 7(ఎల్లో సింగం):**



తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని గడ్డంవారిపల్లెలో ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంగళవారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీకి పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు చేసిన సేవలు మరువలేనివని, పార్టీ బలోపేతానికి ఆయన కలిపిన కృషి విలువైనదని మంత్రి లోకేష్ అన్నారు. ముందుగా ఆయన నివాసానికి వెళ్లిన మంత్రి, సుబ్రహ్మణ్యం నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీ తరపున అన్నివిధాలుగా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆయన ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొంతసేపు సంభాషించి వారి సమస్యలు తెలుసుకున్నారు. పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కలిగించిన నష్టాన్ని భర్తీ చేయలేముగానీ, ఆయన కుటుంబానికి మద్దతుగా నిలబడటం పార్టీ బాధ్యతగా లోకేష్ అన్నారు. త

ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం

# రామ్మూర్తినాయుడికి నివాళి

- ప్రథమ వర్ధంతి సందర్భంగా సంవత్సరీకం కార్యక్రమం
- నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా క్రతువు
- స్మృతివనం వద్ద కుటుంబ సమేతంగా పుష్పాంజలి



**చంద్రగిరి, అక్టోబర్ 7(ఎల్లో సింగం):**

*నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం అయిన నారావారిపల్లెలో జరిగే సంవత్సరీకం కార్యక్రమనికి హాజరయ్యారు.*

*ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, నటుడు నారా రోహిత్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రామ్మూర్తినాయుడి తనయుడు అయిన నారా రోహిత్ చేతుల మీదుగా సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి గ్రామంలో నిర్మించిన నారా రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులు ఆయన స్మృతులను తలచుకుంటూ నివాళులు అర్పించారు. కుటుంబం మొత్తం ఆవేదనతో పాటు గౌరవాన్నీ కలగలిపిన ఈ కార్యక్రమాన్ని ఎంతో శాంతసౌమ్యంగా నిర్వహించారు.*

*సుదీర్ఘ కాలం పాటు టీడీపీ కార్యకలాపాల్లో చురుకుగా ఉన్న నారా రామ్మూర్తినాయుడిని తలుచుకుంటూ, వారి సేవలను గుర్తుచేసేలా ఈ కార్యక్రమం సాగింది. గ్రామస్థాయిలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి స్థానికులు, సమీప బంధువులు కూడా హాజరయ్యారు.*

# రాష్ట్రంలో నూతన బీసీ గురుకులాల ఏర్పాటు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**-ఉన్నత విద్య చదవే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం భరోసా**
**-పావలా వడ్డీతో విద్యా రుణాలిస్తాం**
**-వాల్మీకులను ఎస్టీలో చేరుస్తాం... : మంత్రి సవిత**
**-కర్నూలులో ఘనంగా వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం**






కర్నూలు, ఎల్లో సింగం

రాష్ట్రంలో మరిన్ని నూతన బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి అధిక ప్రాధాన్యమిస్తోంది, దీనిలో భాగంగా బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. వాల్మీకులకు ఎస్టీలో చేర్చేలా కృషి చేస్తామని మంత్రి సవిత ప్రకటించారు. మంగళవారం మహర్షి వాల్మీకి జయంత్యోత్సవాన్ని స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వాల్మీకి రామాయణం రచించి సమాజానికి సన్మార్గాన్ని చూపుతోందన్నారు. వాల్మీకి మహర్షి వాల్మీకులకు మాత్రమే సొంతం కాదని ప్రపంచానికే సొంతమన్నారు. వాల్మీకి రామాయణం ప్రపంచ ప్రఖ్యాతగాంచిందన్నారు. రామాయణం కేవలం మత గ్రంథం మాత్రమే కాదని కుటుంబ విలువలు, నైతిక విలువలు బోధిస్తూ, సమాజ నిర్మాణానికి దిక్సూచిగా పనిచేస్తోందని అన్నారు. భార్యాభర్తలు, అన్న దమ్ముల మధ్య సఖ్యత గురించి, రాజ్య పరిపాలన ఎలా చేయాలో రామాయణం చదివితే చాలని విదేశీయులు సైతం భావిస్తుంటారన్నారు.

**వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తాం...**

వాల్మీకుల అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడితోనే సాధ్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. వాల్మీకులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధే టీడీపీ ధ్యేయమన్నారు. ఎందరో వాల్మీకి సామాజిక వర్గ నేతలకు మంత్రిగా ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఇతర ప్రజాప్రతినిధులుగాసీఎం చంద్రబాబునాయుడుఅవకాశ మిచ్చారన్నారు. రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించేలా 2014-19లో సీఎం చంద్రబాబు శాశ్వత జీవో తీసుకొచ్చారన్నారు. సత్యపాల్ కమిటీ నివేదిక మేరకు 2014-19 మధ్య వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వాల్మీకులను ఎస్టీల్లో చేర్చేలా కృషి చేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**మరిన్ని బీసీ గురుకులాల ఏర్పాటు**

బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నామన్నారు. ఇందుకు ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీగా ఉంటుందన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన బీసీ అభ్యర్థులు 250 మంది వరకూ టీచర్లగా నియమితులయ్యారన్నారు.

**బీసీలను వ్యాపారులుగా చేయడమే లక్ష్యం**

ప్రతి బీసీ ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలోనూ, మెగా డిఎస్సీలోనూ, జీఎస్టీలోనూ ఎక్కువ లబ్ధి చేకూరింది బీసీలకేనన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు బస్తిపాటి నాగరాజు, అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు దేవేంద్రప్ప, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూలనాగరాజు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విజయనగరం:ఎల్లో సింగం

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండల కేంద్రంలో అరకు వేలి అసెంబ్లీ ఇంచార్జి విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా మండల టీడీపీ కూటమి నాయకులు పూలబొకే ఇచ్చి ఘన స్వాగతం పలికిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని టీడీపీ కూటమి నాయకులతో కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.డుంబ్రిగుడ మండల కేంద్రంలోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి అని అన్నారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అరకు నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏద్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు.అలాగే జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ ఇంచార్జి సియ్యారి దొన్నుదొర, మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్,రాష్ట్ర కనీస వేతనలా సంఘం డైరెక్టర్ తుడుము సుబ్బారావు, స్థానిక ఎంపీటీసీ మండ్యాగురు గీత, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,డుంబ్రిగుడ పి ఎ సి ఎస్ చైర్మన్ పాంగి సుబ్బారావు,మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు,గుంటగన్నెలా మాజీ ఎంపీటీసీ,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడ, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి తేడాబారికి చిన్న గెన్ను,మాజీ సర్పంచులు చట్టారి వెంకటరావు,గుంట గంగాధర్, బోయిన పొత్తి,మాజీ బ్యాంకు డైరెక్టర్ భాస్కర్ రావు,క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్,కొర్ర నాగరాజు,యూనిట్ ఇంచార్జి శెట్టి జక్కయ్య,పంచాయతీ అధ్యక్షులు గుజ్జెలి బొంజుబాబు,సూపర్ ఎంపీటీసీ మండ్యాగురు సింహాద్రి, టీడీపీ యువ





కూటమి నాయకులు,సునీల్,గొల్లోరి ప్రసాద్,కిల్లో దన్ను, నాగేష్ కొర్ర నాన్నారావు,శంకర్ హరిబారికి నర్సయ్య, వంతల భీమరాజు,దామోదర్, కుమార్, మురళి, శివ సాగర్,మహిళ మండల ప్రధాన కార్యదర్శి రామి, రాజు, భాస్కరారావు టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి రూ.8వేల కోట్ల రూపాయల భారం పడింది

## ఎమ్మెల్యే పరిటాల సునీత

**-చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు మేలు చేకూరింది**

**-సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- లైబ్రరీ భవనం ప్రారంభం, అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల పరిశీలన**




జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆమె రాప్తాడులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా పాఠశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవా లన్నారు.

జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు.

రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రాప్తాడు మండలం కేంద్రం ఉండే విధంగా చూస్తామని చెప్పారు. ఈ




కార్యక్రమం అనంతరం ఆమె రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని.. త్వరలోనే ఇక్కడ క్యాంటీన్ ప్రారంభం కావాలని ఆమె కాంట్రాక్టర్లకు సూచించారు.

---

# గొప్ప ఆదికవి వాల్మీకి మహర్షి





- **వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**
- **ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
- **పుట్టపర్తిలో ఘనంగా శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**

పుట్టపర్తి, :
వాల్మీకి మహర్షి గొప్ప రచయిత ఆది కవి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం షాదిమహల్ లో మంగళవారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకుముఖ్య అతిథిగా పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్లు, వాల్మీకి కుటుంబ సభ్యులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి గొప్ప ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేకతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని కులాలను మతాలకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. 7000 సంవత్సరాల క్రితం వాల్మీకి రచించిన రామాయణ కావ్యం ఇప్పటికీ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. బోయ కుటుంబంలో జన్మించిన రత్నాకర్ తనజీవితమలో ఒక వేటగాడిగా, ఒక దొంగగా.. ఆ తర్వాత ఒక వాల్మీకి మహర్షిగా జీవితాన్ని మార్చుకున్నాడని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం లో రామునికి హనుమంతుడు ఒక మంచి స్నేహితుడిగా విశ్వస్వనీయుడిగా ఎలా ఉండాలో తెలియజేశారు, అలాగే రాముడు లక్ష్మణుడు సోదరులుగా కలసి మెలసి జీవితాన్ని ఎలా కొనసాగించాలో ప్రతి సోదరులకు ఒక మార్గదర్శిగా నిలిచారు, శ్రీరాముడు ఆయన సతీమణి సీత నిజ జీవితంలో భార్య ఎలా ఉండాలి భర్త ఏ విధంగా ఉండాలో ఈ రామాయణ కావ్యం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా రామాయణం నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం తనకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అందుకు వాల్మీకి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి యుగ పురుషుడని కొనియాడారు. రామాయణంలో శ్రీరామచంద్రుడి పాలన ఎలా సాగిందో వాల్మీకి మహర్షి రామాయణ కావ్యం ద్వారా సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చారన్నారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి చరిత్రలో స్థిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలనిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే వాల్మీకులను ఎస్టీల్లోకి చేర్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. వాల్మీకి బోయ కులస్తులకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయ కమ్యూనిటీ భవన నిర్మాణానికి విగ్రహం ఏర్పాటు చేయాలని బోయ వర్గానికి చెందిన వాల్మీకి సంఘ సభ్యులు కోరారు.జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ , మహర్షి వాల్మీకి జీవితం నేటి యువతరానికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. మార్చి వాల్మీకి ఒక గొప్ప ఆది కవి యుగపురుషుడు అని కొనియాడారు. వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శప్రాయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు ,వాల్మీకి (బోయ)సంఘానికి చెందిన సభ్యులు ,బీసీ వెల్ఫేర్ జిల్లా  అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం బుక్కపట్నం లో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బుక్కపట్నం మండల కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ భవనంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు.కొత్త చెరువు లో కొత్తచెరువు మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంట స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు వాల్మీకి బోయకులస్తులు పాల్గొన్నారు.

# కూచిపూడి గ్రామాన్ని సుందరమైన వారసత్వ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముమ్మరంగా చర్యలు

మచిలీపట్నం,ఎల్లో సింగం

నాట్య కళకు ప్రసిద్ధి చెందిన కూచిపూడి గ్రామాన్ని సుందరమైన వారసత్వ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మొవ్వ మండలం కూచిపూడి కూచిపూడి గ్రామం అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద మంజూరైన 3 కోట్ల రూపాయలు నిధులతో కూచిపూడి గ్రామాన్ని వారసత్వం గ్రామంగా సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతిపాదించిన మొదటి, రెండు ప్రాజెక్టు పనులను ఒకేసారి చేపట్టాలన్నారు. గ్రామంలో సరైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటుచేసి మురుగునీరు బయటకు రాకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వర్షపు నీరు కూడా ఎక్కడ నిలబడకుండా పైపుల ద్వారా వెళ్లే మార్గం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ప్రవేశ మార్గం తోరణం నుండి కోనేరు వరకు రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందించాలన్నారు. గ్రామంలోని ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు కూచిపూడి నాట్య కళకు సంబంధించిన వస్తు సామాగ్రి తయారీ కోసం కుట్టు మిషన్లను పి %-%ఫోర్ కార్యక్రమం ద్వారా సమకూర్చాలన్నారు. గ్రామంలో ముళ్ళ పొదలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక వద్ద దుస్తులు మార్చుకునే గదులు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి కళాత్మకంగా ఎర్రటి రంగులు వేయించాలన్నారు. వీధి దీపాలు, అక్కడక్కడ బల్లలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, పర్యాటకశాఖ ఏడి లజ్వంత నాయుడు, జిల్లా పర్యాటక అధికారులు రామ లక్ష్మణ్, డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమేశ్వర్, పంచాయతీరాజ్ ఎస్ఇ రమణ రావు, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేశ్వరరావు, కూచిపూడి ఎంపీడీవో సుహాసిని, తహసిల్దార్ మస్తాన్, గ్రామస్తులు కొండవీటి అమర బాలేశ్వర రావు, గూగుల్ మీట్లో ఏ పి టి ఏ మార్కెటింగ్ మేనేజర్ పద్మారాణి , ఏపీటీడీసీ ఎస్ ఈ ఈశ్వరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



# అనంతపురం కలెక్టర్ దృష్టికి రాప్తాడు నియోజకవర్గ సమస్యలు

## మూడు మండలాల పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### జిల్లా కలెక్టర్ ఆనంద్ తో మర్యాదపూర్వక భేటీ

రాప్తాడు ఎల్లో సింగం

రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ ఐఏఎస్ తో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల సమస్యలను



వివరించారు. ఇటీవల పెండింగ్ లో ఉన్న పనుల గురించి కూడా కలెక్టర్ కు తెలిపారు హంద్రీనీవా ద్వారా నీరు అందించాల్సిన ప్రాంతాల గురించి, ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ గారిని కోరారు

# మడకశిరలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

## కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎస్.రాజు, నాయకులు

మడకశిర :ఎల్లో సింగం

వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో నేడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి జయంత్రి సందర్భంగా మడకశిర పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రక్తదానం చేసేవారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.....ఈ ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. వాల్మీకి సామాజికవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రోత్సహించిన ఘనత కూడా చంద్రబాబుగారికే సొంతం. కూటమి ప్రభుత్వంలో వాల్మీకి సామాజికవర్గాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుగారు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. 2024 ఎన్నికల్లో వాల్మీకి సామాజికవర్గం మొత్తం కూటమి ప్రభుత్వానికి అందించిన సహాయసహకారాలు మరువలేనివి అని ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

## వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

మచిలీపట్నం,ఎల్లో సింగం

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాల్మీకి చిత్ర పటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ శాఖ జిల్లా అధికారి జి రమేష్, మెప్మా పీడీ సాయిబాబు తదితరులు భాగస్వాములై వాల్మీకి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.



# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసిన న్యాయవాదిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం,జిల్లా కొమరాడ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో అత్యంత కీలకమైన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన ఒక న్యాయవాది దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఇలాంటి సందర్భంలో నాగరిక ప్రజాస్వామిక సమాజంలో ఇలాంటి చర్యలు కి ఆస్కారం లేదని ఇది ధర్మాన్ని ఉల్లంఘించడమేనని ఇలాంటి సందర్భంలో హింసకు తావు లేదని కాబట్టి ఇలాంటి చర్యలు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే దాడి చేసిన న్యాయవాదిని తక్షణమే శిక్షించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కోరుతున్నాం లేని యెడల భవిష్యత్తులో ఇలాగే జరిగితే ఆందోళన తప్పదన్నారు.

# గుడిమెట్ల గ్రామంలో ఎస్ కే నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం



నందిగామ ఎల్లో సింగం

నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో కూటమి నేతలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు స్థానికులతో కలసి నూతన వాటర్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్లాంట్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సమిష్టి కృషితోనే సంబరాలు విజయవంతం

**-దసరా మహోత్సవ యజ్ఞంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదములు: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ**

**-ఒక అద్భుత ఘట్టం ముగిసింది: విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు**

**-కృష్ణానదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన తరుణంలో నిర్వహించిన ఈ దసరా ఓ కేస్ స్టడీ: విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర**

**-దసరా మహోత్సవాల ప్రశాంత నిర్వహణపై జిల్లా యంత్రాంగానికి అభినందనలు**

**-అధికారులకు ప్రశంసాపత్రాల అందజేత**

విజయవాడ, ఎల్లో సింగం

దసరా ఉత్సవాలను నిర్విఘ్నంగా నిర్వహించడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ధన్యవాదాలు తెలిపారు. దసరా నవరాత్రులను విజయవంతంగా ముగియడంపై అన్ని శాఖల అధికారులతో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ , నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, వియంసి కమిషనర్ ధ్యానచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూతొక్కిసలాటలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడంలో సఫలమయ్యామని చెప్పారు. ఈసారి దసరా 11 రోజులు నిర్వహించామని, భక్తులు గత సంవత్సరం కంటే అధికంగా, 16.5 లక్షలు వచ్చారని, అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి సమన్వయంతో దర్శన ఏర్పాట్లు చేసామని చెప్పారు. గత సంవత్సరం దసరా అనుభవాలతో నగర పోలీస్ కమిషనర్ ఒక పుస్తకం రూపొందించారని, ఇప్పుడు అన్ని శాఖల అభిప్రాయాలతో ఒక పుస్తకాన్ని రూపొందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో దసరా నిర్వహణకు ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఫీడ్ బ్యాక్ ను లిఖితపూర్వకంగా తెలపవచ్చన్నారు. ఉత్సవాల సక్రమ నిర్వహణకు సహకరించిన అన్ని శాఖల అధికారులతోపాటు గుంటూరు, కృష్ణ జిల్లాల కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ నగర కమిషనర్ కృష్ణ జిల్లాల కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ%ా% ఈ సంవత్సరం దసరా ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయడం తన 27 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద సవాలు అని చెప్పారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులతో పాటు, కార్నివాల్ కు వచ్చిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుంటే 20 లక్షలు అవుతారని, ఇంతమందికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడడం సాధారణ విషయం కాదన్నారు. గత సంవత్సరం తొక్కిసలాట జరుగుతుందేమో అని కొన్ని సందర్భాల్లో భయపడ్డానని, ఈసారి అందుకు ఆస్కారం లేకుండా




చక్కటి ప్రణాళికతో నిర్వహించామని తెలిపారు. ఎవరైనా నేరస్తులు వస్తున్నారా అనేది తెలుసుకోవడానికి 1,44,000 మంది ఫోటోలతో ఎఫ్ ఆర్ ఎస్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల క్యూలైన్లు, పాసుల విషయంలో గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. రూ. 500, టికెట్లను తీసివేయటం సత్ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది కూడా అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు.విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రోజులో మూడుసార్లు సాధారణ భక్తుడిగా క్యూలైన్లో వెళ్లి దర్శనం చేసుకున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్దు ఎందుకు వీలుగా ఒక కలెక్టర్ ఇన్నిసార్లు క్యూ లైన్ లో వెళ్లడం ఇదే మొదటిసారని చెప్పారు. పూర్తి సమన్వయం ఉంటే అద్భుతాలు జరుగుతాయనడానికి ఈ ఉత్సవాల నిర్వహణే నిదర్శనమన్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన సమయంలో నిర్వహించిన ఈ దసరా ఒక కేస్ స్టడీగా నిలిచిపోతుందని చెప్పారు.డీసీపీ సరిత మాట్లాడుతూ ప్రణాళిక, సన్నద్ధత, అమలు మూడూ సక్రమంగా జరగటం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. అన్ని శాఖల మధ్య చక్కటి సమన్వయం ఉండడానికి కలెక్టర్, సిపి, వియంసి కమిషనర్లు చేసిన కృషే కారణమన్నారు.దసరా మహోత్సవాలు విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులకు కలెక్టర్, పోలీస్ కమిషనర్, వి ఎం సి కమిషనర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె.చైతన్య, కే.మాధురి, కే.బాలకృష్ణ, డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ, అన్ని శాఖల జిల్లా అధికారులు, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కోసం నిధులు కేటాయించండి

### గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి కోరిన గిరిజన సంఘాల నాయకులు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

మన్యం జిల్లాలో ఉన్న ఆశ్రమ మరియు గురుకుల పాఠశాల, కళాశాలలకు వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి యం. మల్లికార్జున నాయక్ ను కోరారు.అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి గురుకులం మరియు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జీవిత భీమ (స్టూడెంట్ ఇన్సూరెన్స్) పాలసీ ఏర్పాటు చేయాలని తెలియజేశారు.మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనారోగ్యానికి గురై మృత్యువాత పడితే చిరుద్యోగులపై చర్యలు తీసుకోవడం బాధాకరం వారిపై తీసుకున్న చర్యలు వెనక్కి తీసుకోనీ వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాల ని కోరారు.కురుపాం



గురుకులం పాఠ శాలలో పని చేస్తున్న పేద గిరిజన చిరు ద్యోగి అయిన ఎన్ ఎమ్ ఎస్.విజయ ని సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరిక చంద్రశేఖర్, పల్ల సురేష్, దోని సురేష్, రామకృష్ణ , లోవరాజ్ కె. టి బాబ్జీ పాల్గొన్నారు..

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడిని ఖండించాలి....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి మన న్యాయవ్యవస్థపై,రాజ్యాంగ స్ఫూర్తి పై జరిగిన దాడిగా భావించాలని కారుణ్య ఫౌండేషన్ మరియు రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సి జె ఐ పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాంటి విద్వేష చర్యలకు మనదేశంలో స్థానం లేదని అన్నారు. ప్రతి భారతీయుడు ఈ చర్య ను ఖండించాలన్నారు.సుప్రీంకోర్టు లో షూ విసిరిన న్యాయవాది చర్యను తేలికగా తీసుకోకూడదని ,ఈ సంఘ టనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నిందితుడు,తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సి జె ఐ కక్ష చర్యలకు పోకుండా ఆయన ప్రద ర్శించిన మానవత్వం,విలువలు న్యాయవ్యవస్థ పై ఉన్న దృఢత్వం ప్రశంసనీయమని అన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలి

### డి ఓ కి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఈరోజు డివో ఆఫీస్ కు వెళ్లడం జరిగింది. డి.ఓ కి వినతి పత్రం అందించి పండగ పూట వంట కార్మికులను పస్తులు ఉంచారని నాలుగో నెల వంట బిల్లులు ఐదు నెలల జీతాలు ఇయ్యకుండా మళ్ళీ స్కూల్లో ప్రారంభమైన కోడుగుడ్లు పెట్టమని రాగిజావ పోయమని ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తూ మాకు డబ్బులు రానందున కోడిగుడ్లు పెట్టలేము రాగి జావా అందించలేము మెనూ ప్రకారం పెట్టాలంటే సక్రమంగా డబ్బులు వేస్తేనే అందిస్తామని విద్యాశాఖ అధికారులు డీఈవో కి వినతి పత్రాలు అందజేయడం కోసమని వెళ్లడం జరిగింది అక్కడ డివో వేరే మీటింగ్ లో ఉన్నందువలన అక్కడ ఉన్న స్థానిక సూపర్డెంట్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది దీంట్లో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, మండల కార్యదర్శి స్వప్న శిరీష మాడిశెట్టి పద్మ సరోజ ఈసం నరసమ్మ పుణ్యం నాగమణి తదితరులు పాల్గొనడం జరిగింది.

## తృటిలో తప్పిన ప్రమాదం

సీతంపేట అక్టోబర్ 7(ఎల్లో సింగం)



సీతంపేట మండలం తాసిల్దార్ శ్రీ కన్య కు చెందినకారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ప్రమాదం తృటిలో తప్పింది.తాసిల్దార్ విధి నిర్వహణలో భాగంగా మంగళవారం పొల్లగిరిజన ప్రాంతాలనుసందర్శించి తిరుగు ప్రయాణంలో సీతంపేటకార్యాలయానికి వస్తుండగా దేవనాపురం సీతంపేట మార్గం సమీపంలో ద్విచక్ర వాహనం కారుఢీకొనడంతో తాసిల్దార్ కారు ముందు భాగంనుజ్జు అయిపోయింది ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటిప్రమాదంజరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈసంఘటనపై సీతంపేట ఎస్సై వైఅమ్మన్నరావు వద్ద ప్రస్తావించగా ఎవరికిఎటువంటి గాయాలు తగలలేదని దీనిపైఎలాంటి ఫిర్యాదు అందలేదని ఆయనతెలిపారు.

# వాల్మీకులకు మొదటి నుంచి న్యాయం చేసింది

## తెలుగుదేశం పార్టీ మాత్రమే

**-ఎస్టీ రిజర్వేషన్ కూడా త్వరలో సాధ్యమవుతుంది.. టిడిపి నాయకులు**

**-అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు**

**-ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు ఘనంగా కార్యక్రమం**

అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి: వాల్మీకులకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది.. ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించి వాల్మీకి మహర్షి.. మానవాళికి ఒక సన్మార్గాన్ని సూచించారన్నారు. ఆదికవిగా ఆయన ఎప్పటికీ పూజ్యనీయులన్నారు. బోయలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎస్టీ జాబితా జగన్ చేసిన తప్పిదాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం దీనిపై పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, కాశీ విశ్వేశ్వర దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి,



టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, వాల్మీకి కుళ్ళాయప్ప, కమ్మూరు నాగరాజు, బోయ నాగరాజు, సుంకన్న, వాల్మీకి పనింద్ర, బోయ శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, రామాంజనేయులు, కృష్ణంరఘు , శివాజీ, శ్రీనివాసులు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బళ్లారి గోపాల్, నాగేష్, శివ, జయరాం నాయక్, మహిళా నాయకురాళ్లు కంటాదేవి, నాయుడమ్మ, రమాదేవి వాల్మీకి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తాం

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: పార్వతీపురం ప్రాంతంలో చిన్న తరహా, మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు, అందులో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేసేందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలో గల పలువురు ప్రముఖులను, వ్యాపారవేత్తలను, పారిశ్రామికవేత్తలను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి వ్యాపార అభివృద్ధికి, తద్వారా పలువురు నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరిగే విషయంపై చర్చించారు. పార్వతీపురం ప్రాంతంలో పరిశ్రమలు రాబట్టేందుకు నేను కృషి చేస్తానని, దీనికి ప్రభుత్వ సహకారం ఉంటుందని, మీరంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని అన్నారు. పార్వతిపురం పట్టణ అభివృద్ధి జరగడానికి మనమంతా సమన్వయంతో కృషి చేద్దామని అన్నారు. పట్టణ అభివృద్ధికి



ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఐటీడీపీ కో ఆర్డినేటర్ బార్నాల సీతారాం, టిడిపి పట్న అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# గృహ నిర్మాణాల పురోగతిపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి: జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో సహాయ కలెక్టర్ ఫర్వీన్ జాహిద్ తో కలిసి గృహ నిర్మాణ పురోగతిపై ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెలకు కేవలం 2 లేదా 3 మాత్రమే పూర్తి చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సరైనది కాదన్నారు. వచ్చే మార్చి 31వ తేదీ లోపు నిర్మాణాలను పూర్తి చేస్తేనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు జరుగుతాయని, ఆ లోపుగా పూర్తి చేయకపోతే పథకం ముగింపు అవుతుందని ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతిని వివరించాలన్నారు. వెలుగు పథకం కింద కూడా అవసరమైన వారికి రుణాలు అందిస్తారని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని కొన్ని లేఔట్లను మెరక చేయవలసిన అవసరం ఉందని, దానివల్ల లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అలాంటి సమస్యలు ఉన్న లేఅవుట్ల వివరాలను నియోజకవర్గాలవారీగా అందించాలని అధికారులకు సూచించారు .కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతిని వివరించాలన్నారు. వెలుగు పథకం కింద కూడా అవసరమైన వారికి రుణాలు అందిస్తారని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని కొన్ని లేఔట్లను మెరక చేయవలసిన అవసరం ఉందని, దానివల్ల లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అలాంటి సమస్యలు ఉన్న లేఅవుట్ల వివరాలను నియోజకవర్గాలవారీగా అందించాలని అధికారులకు సూచించారు. ఈనెల 21వ తేదీన పురోగతిపై మరల సమీక్షిస్తామని, ఆ లోపుగా వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను ముందుకు తీసుకువెళ్లి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ కార్య నిర్వహణ అధికారి బుజ్జి బాబు, డిఆర్డిఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, మార్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

సీతంపేట అక్టోబర్ 7(ఎల్లో సింగం) ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కంటే గౌరవమైందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంస్థానికఐటిడిఎలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుసామాజిక అంశాల పట్లఅవగాహనకల్పించాలనిఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తునునిర్ణయించేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయులునిజాయితీ, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తే విద్యార్థులభవిష్యత్తు బంగారుమయమవుతుందని అన్నారు. గిరిజనప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంతో ఓపిక,పట్టుదల ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతాల్లోసేవలందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. గిరిజనవిద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలనిసూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎటువంటిసమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకుచర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం



ఐటిడిఎఉపాధ్యాయుడ్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణపరిధిలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది ఉత్తమఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్, ప్రశంసా పత్రాలనుఎమ్మెల్యే అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి ఐటిడిపి కో ఆర్డినేటర్ హిమరక పవన్ ఐటిడిఎ ఎపిఒజి.చిన్నబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ డిఇఒ జి. రాంమోహనరావు, ఐటిడిఎ ఎఒ వి. సునీల్, సూపరిండెంటెంట్ ఎటిడబ్ల్యూఒ సూర్యం అప్పారావు, పిఎంఆర్సి సిబ్బంది,రాములమ్మ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుకి అడ్డంగా పడిన చెట్టుని తొలగించండి

సీతంపేట అక్టోబర్ 7(ఎల్లో సింగం) సీతంపేటమండలంలోసోమవారం సాయంత్రం కురిసిన భారీ గాలివానకు గుమడ గ్రామం సమీపంలో చెట్లు విరిగి రోడ్డుపై అడ్డంగా పడ్డాయి. దోనుబాయి కేదారిపురం వెళ్లిన బస్సు లు చెట్టు పడడంతో తిరగడానికి నానా అవస్థలు పడి సైడ్ నుంచి తిప్పుతున్నారు. ద్విచక్రవాహనదారులు రాత్రి సమయంలో ప్రయాణం లో



ప్రమాదాలు జరుగుతాయని భయాందోళనలు చెందుతున్నారు. అదికారులు స్పందించి రోడ్డు పై పడిన చెట్టుని తోలగించాలని ప్రయాణికులు ప్రజలు కొరుకుతున్నారు.

# ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు విజయవంతం

## ఏ కుల వృత్తి లేని బోయ వాల్మీకులకు ఎస్టీ సాధన ఏకైక లక్ష్యం





**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**

హొళగుంద మండల కేంద్రం నందు ఉన్నటువంటి శ్రీ.వాల్మీకి సర్కిల్లో శ్రీ.వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి అక్కడ నుండి ఆదోని రోడ్డు మీదగా శివాజీ సర్కిల్ మరియు బస్టాండ్ మీదుగా వాల్మీకి సర్కిల్ వరకు శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపుగా వెళ్లి రామాయణ సృష్టికర్త ఆదికవి శ్రీ.వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందిరామాయణ సృష్టికర్త ఆది కవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసేని విరుపాక్షి తనయుడు బూసేని చంద్రశేఖర్ మరియు ఆలూరు మాజీ జడ్పిటిసి రాంభీం నాయుడు మరియు కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శ్రీ వాల్మీకి మహర్షి సేవా ట్రస్టుకు 60 సెంట్లు భూమిని హెచ్.పవన్ కుమార్ ఇచ్చారు అదేవిధంగా శ్రీ.వాల్మీకి సేవా సమితి ట్రస్ట్ అభివృద్ధి కోసం బోయ తోక వెంకటేష్ 20.వేల రూపాయలు అదేవిధంగా ఈడిగా గోవింద గౌడ్ వాల్మీకి జయంతి వేడుకలకు 10.వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు.బిఈ సందర్భంగా వాల్మీకి కుల బాంధవులు పెద్దలు వాల్మీకి యువ నాయకులు మాట్లాడుతూ.ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి సాధారణ ఒక వ్యక్తి నుండి యావత్ భారతదేశానికి ఒక ఆదర్శ మహానుభావుడుగా నిలిచాడు. రామాయణ సృష్టికర్త అని కూడా ఆయన్ని వ్యాఖ్యానిస్తారు అంతటి మహానుభావుడు మన వాల్మీకి మనం వాల్మీకి కులంలో పుట్టడం మనమందరం చేసుకున్న ఎన్నో మన వాల్మీకి మనం వాల్మీకి కులంలో పుట్టడం మనమందరం చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యం అని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలు అభివృద్ధికి నోచుకోకపోవడం చాలా బాధాకరం కాబట్టి వాల్మీకులు విద్య వైద్య రాజకీయ పరిజ్ఞానంతో అన్ని రంగాలలో మనం సత్తాను చాటి మన ఎస్టి సాధనను సాధించుకుందాం ఏ కులవృత్తి లేని ఏకైక కులం ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం మన వాల్మీకులు మాత్రమే కాబట్టి అన్ని రంగాలలో మనం రాణించి మనం ముందుకు వెళ్లాలని వారు వాల్మీకి కుల బంధువులు అందరికీ తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం వాల్మీకులను గుర్తించి స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి ఎస్టీ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు ఎన్నో చేసిన కూడా ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా వాల్మీకులను గుర్తించలేదు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బోయ వాల్మీకులను గుర్తించి వాళ్లు కోరుతున్న ఏకైక మార్గం ఎస్టీ సాధన కాబట్టి వాళ్ల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వ నెరవేరుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన వాల్మీకి కుల బాంధవులు అందరికీ అన్నదాన కార్యక్రమం కూడా పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మండల పరిధిలోని గెజ్జహళ్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను టిడిపి సీనియర్ నాయకులు ముల్లా నబి రసూల్ ,డిసి బొజ్జన్న, నాగిరెడ్డి జనసేన హారున్ భాష దావూద్ షేక్షా అబ్దుల్ ఖాసీం శేఖర్ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు తదితరులుఈ కార్యక్రమంలో వాల్మీకి కుల బాంధవులు వాల్మీకి కుల పెద్దలు వాల్మీకి యువ నాయకులు కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తాం...

### పట్టణంలోని పలువురి ప్రముఖులను, పారిశ్రామికవేత్తలను, వ్యాపారవేత్తలను కలిసి హామీ ఇచ్చిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం ప్రాంతంలో చిన్న తరహా, మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు, అందులో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేసేందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలో గల పలువురు ప్రముఖులను, వ్యాపారవేత్తలను, పారిశ్రామికవేత్తలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి వ్యాపార అభివృద్ధికి, తద్వారా పలువురు నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరిగే విషయంపై చర్చించారు. పార్వతీపురం ప్రాంతంలో పరిశ్రమలు రాబట్టేందుకు నేను కృషి చేస్తానని, దీనికి ప్రభుత్వ సహకారం ఉంటుందని, మీరంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని అన్నారు. పార్వతీపురం పట్టణ అభివృద్ధి జరగడానికి మనమంతా సమన్వయంతో కృషి చేద్దామని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈసమావేశంలో ఐటీడీపీ కో ఆర్డినేటర్ బార్నాల సీతారాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు...



**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**

శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా విజయనగరం విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.



**విజయనగరం ఎల్లో సింగం న్యూస్.**

శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవానికి విచ్చేసిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని, హెూమ్ మంత్రి వర్యులు వంగళపూడి అనిత గారు ని జిల్లా పరిషత్ అతిధి గృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి హాజరు అవ్వడం జరిగింది...

# జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కార్యదర్శి...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి లో చేరిన కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థులను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి యం.మల్లికార్జున నాయక్ సందర్శించి విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా కార్యదర్శి జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ముందుగా కురుపాం గురుకుల పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలతో పాటు గదులను, వంటకాలను నిశితంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాలలో కొత్తగా ఏర్పాటుచేసిన ఆర్.ఓ ప్లాంటును ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ఆయన అక్కడ కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం అక్కడి విద్యార్థులతో ముచ్చటించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రతతో వ్యాధులను నివారించవచ్చని సూచించారు. భోజనానికి ముందు, తదుపరి సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని, అదేవిధంగా మరుగుదొడ్ల వినియోగం తదుపరి కూడా చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలని హితవు పలికారు. అక్కడి నుంచి పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ఆయన ఆసుపత్రిలో చేరిన విద్యార్థులను పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో స్పందించి విద్యార్థులకు సరైన వైద్యాన్ని అందించినందుకు జిల్లా యంత్రాంగాన్ని, వైద్యులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం సబ్ కలక్టర్ ఆర్. వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. జి. నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నాగ శివజ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారతా అధికారి ఆర్. కృష్ణవేణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# మండలంలో 2.5 కోట్ల రూపాయల రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ ఏటూరు రోడ్డు వద్ద రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాబార్డ్ నిధులతో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టులు చేపట్టబడుతున్నాయి. కూటమి నేతలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , స్థానికులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా శంకుస్థాపన చేయబడిన రోడ్డు నిర్మాణాల వివరాలు ఇలా ఉన్నాయి, తోట రావులపాడు నుండి చింతలపాడు వరకు 4.25 కిలోమీటర్ల పొడవున సీసీ (సిమెంట్ కాంక్రీట్) బీటీ (బిట్యూమినస్) రోడ్డు నిర్మాణం చేపట్టబడుతోంది. అలాగే, చందర్లపాడు నుండి పాటైంపాడు వరకు 0.65 కిలోమీటర్ల మరో రోడ్డు కూడా ఈ ప్రాజెక్టులో భాగం. ఈ రోడ్లు పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. నాబార్డ్ నిధులతో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టబడుతున్న ఈ రోడ్డు నిర్మాణాలు స్థానికుల జీవన ప్రమాణాలను పెంచుతాయి" అని అన్నారు. ఈ ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

# మానవత్వానికి చిరునామా

## మేము సైతం టీం లీడర్ మొవ్వ ఫణీంద్ర



ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:

మానవత్వానికి చిరునామా మేము సైతం టీం లీడర్ మొవ్వ ఫణింద్ర మేము సైతం టీం సభ్యులుగా, నిరుపేద కుటుంబాలకు అండగా గుడివాడ కు చెందిన దాత గూడపాటి భాను ప్రసాద్ ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ తన ఉదారతను చాటుకున్నారు. "మేము సైతం మీకోసం మేమున్నాం" అనే కార్యక్రమం ద్వారా టీం సభ్యులు గా ప్రజా సేవ కార్యక్రమాలలొ పాలు పంచుకొంటూ, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రెండు నిరుపేద కుటుంబాలకు తన మనవరాలు పాశర్ల మీహిర పేరు మీద నెలనెలా నిత్యావసర సరుకులు అందించి ఆదర్శంగా నిలుస్తూన్నారని,మీడియా ప్రతినిధులతో మొవ్వ ఫణింద్ర మాట్లాడుతూ, ముదినేపల్లి మండలం అంబేద్కర్ కాలనీకి చెందిన గోన మాధవి గత 18 ఏళ్లుగా నడవలేని స్థితిలో ఉండి, ప్రభుత్వ పింఛను కూడా అందని దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని,మరియు బిళ్ళపాడు గ్రామానికి చెందిన నంద్యాల దుర్గారావు కుమార్తె ఈశ్వరి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఇబ్బంది పడుతోందని ఈ రెండు కుటుంబాల దీనస్థితిని చూసి "మేము సైతం మీకోసం మేమున్నాం" బృందం సభ్యులు దాత గూడపాటి భాను ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వారి పరిస్థితికి వెంటనే చలించిపోయిన ఆయన, తన మనవరాలు పాశర్ల మీహిర పేరు మీద, ఈ రెండు కుటుంబాల ఆహార పోషణ కోసం ప్రతి నెలా సరిపడా సరుకులను అందించేందుకు ముందుకొచ్చారని, ఈయన ప్రతి ఆదివారం గుడివాడలో నిరాదారులైన 100 మందికి అల్పాహారం అందిస్తున్నారని, ఈ కార్యక్రమంలో, నేషనల్ హైవే ఆర్.ఈ. అయిన భానుప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, దాతల పేరు మీద సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందించారని, కష్టకాలంలో తమకు అండగా నిలిచిన గూడపాటి భాను ప్రసాద్ కి, వారి మనవరాలు మీహిర కి సహాయం పొందిన రెండు కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

# సింగరేణిలో సెక్యూరిటీ గార్డుగా పదవి విరమణ పొందిన సామర్ల గోపి

## సన్మానించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం నివాసి సింగరేణి లో 36 సంవత్సరాలుగా సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన సామర్ల గోపిని ఘనంగా సత్కరించి సన్మానించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా కోశాధికారి ఇండిగపల్లి శంకర్, జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, ఆవునూరి సంజీవరావు, కూరగాయల శ్రీనివాస్, బొంకూరి పోశం, ఇల్లందుల దుర్గయ్య, కొత్తూరు రవి, మాటేటి అంజయ్య,ఖంపెల్లి వాసు, సామర్ల నర్సింగరావు, నాగేల్లి మొగిలి, చెరీపల్లి కోటేశ్వరరావు, సామర్ల రమాకాంత్, మరపాక సక్కుబాయి,నరేష్, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, బిసి సంఘం నాయకులు రామారావు, అన్నవరం, మైనార్టీ నాయకులు ఎండి హుస్సేన్, ఎస్.కె నాగుల్ మీరా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి కారణజన్ముడు

## వాల్మీకి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

మహాకవి, మనకు రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి కొనియాడారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, తన రామాయణ ఇతిహాసం మానవాళికి రచించిన తొలి గ్రంథమని అన్నారు. ఆదికావ్యమైన వాల్మీకి రామాయణం భారతీయ భాషలోనే కాక అన్ని ప్రాంతాల్లో ఆదరణ పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ మండలం ఎర్రగుంట పీహెచ్సీలో ఆశా డే

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో జయలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అక్టోబర్ 7 ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో నవజాత శిశు మృతితరాన్ని తగ్గించడానికి ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి గర్భవతిని త్వరితంగా నమోదు చేయాలని, అలాగే ప్రతి గర్భవతికి తప్పనిసరిగా నాలుగు ప్రాసవ ముందస్తు తనిఖీలు.ఎచ్పీఎల్సీ పరీక్ష చేయించాలన్నారు.ఇది వైద్యాధికారులు ఫ్రంట్‌లైన్ వర్కర్లు కలిసి నిర్వహించాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు.అలాగే, ప్రస్తుత కాలంలో వెక్టర్ వ్యాధులు (దోమల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో డ్రై డే నిర్వహించాలి ప్రజల్లో జాగ్రత్తలు, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో వైద్య అధికారి డా. ప్రియాంక ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భక్త కనకదాసు విగ్రహ నిర్మాణ పనులను పరిశీలన

### కురువ మహిళా నేత శశికళ కృష్ణమోహన్ దంపతులు



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక కడ్లేమాగి రహదారి వద్ద మాదాసి కురువ మా దారి కురువ సంఘం తరపున ఏర్పాటు చేయబోయే భక్త కనకదాసు విగ్రహ నిర్మాణ పనులను మంగళవారం కురువ మహిళా నేత శశికళ కృష్ణమోహన్ దంపతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువ కమ్యూనిటీ హాల్ కొరకు ఏర్పాటుచేసిన స్థలాన్ని వారు పరిశీలిస్తూ విగ్రహ నిర్మాణం త్వరితగతిన చేపట్టి కమ్యూనిటీ హాల్ సైతం ఏర్పాటు చేసేలా కురువ సోదరులు ముందుకు రావాలన్నారు అలాగే భక్త కనకదాసుని 8 అడుగుల విగ్రహాన్ని అందిస్తామని వారు తెలిపారు కురువల సమస్యలపై తమ వంతుగా పోరాడుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాదాసి మా దారి కురువ సంఘం నాయకులు మార్లమడికి కృష్ణమోహన్,డాక్టర్ చంద్రశేఖర్, ఎస్కే గిరి, హెబ్బటం ముక్కర నందిష, మార్లమడికి చంద్ర, ముద్దటమాగి గర్జప్ప,కురువ సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**-పాల్వంచ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొత్వాల విస్తృత పర్యటన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ .మారుమూల ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు,చంద్రలగూడెం, రేగులగూడెం, బంజర, లక్ష్మీదేవిపల్లి, నరసింహ సాగర్, మల్లారం, మందెరకాలపాడు, మొండికట్ట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ రెడ్డి గూడెం యానంబైల్ గ్రామాలలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు విస్తృత పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాలలో కొత్వాల మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలవాలని కొత్వాల కోరారు. కాంగ్రెస్ లో చేరిన లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ పాల్వంచ మండలం ఉల్వనూరు పర్యటన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బిక్షం తోపాటు ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్ పి మాజీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జేపీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వాసం మంగయ్య, జమ్ముల రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ముగితే ముసలయ్య, బరిపటి ఆనంద్, తౌడోజు బ్రహ్మచారి, మాజీ ఎంపీపీ వర్స నారాయణ, వజ్జా నరేష్, కొర్సా వెంకటేశ్వర్లు, షార్ప సురేష్, రాపోలు రవి, దూలం భారత్, రెడ్డి శ్రీను, కట్టా సోమయ్య, గంధం రామారావు, పరమేష్, పడిగె కోటేశ్వరరావు, కాలం సంజీవరావు, కాలం రాజు, కొర్సా విజయ, సుమలత, గోపాల్, కందుకూరి శ్రీను, బండారి వేణు, రౌతు చంద్రయ్య, తండా సూరయ్య, శెట్టిపల్లి రమాదేవి, యాకిరెడ్డి, నరేష్, పొట్టెయ్య, సామా జనార్ధనరెడ్డి, భద్రా రెడ్డి, సర్పాల లింగయ్య, బుడ్గామ్ కిరణ్, బొశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీ కి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## జిఎం శాలెం రాజు ఆధ్వర్యంలో

### కొత్తగూడెం ఏరియాలో శ్రీవాల్మీకి మహర్షి జయంతివేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయము నందు మంగళవారము నాడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు.ముందుగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సి%డ%ఎండి ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఆదేశాల ప్రకారం మన సింగరేణి వ్యాప్తముగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని అన్నారు. త్రేతాయుగంలో నివసించిన మహర్షి వాల్మీకి నారదుని నుండి రాముడి కథను నేర్చుకున్నాడని అతని మార్గదర్శకత్వంలో, అతను రామాయణ ఇతిహాసం రాశాడని అన్నారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామయణముగా మహా కావ్య రచన గావించిన ఋషి గా, సంస్కృత సాహిత్యములో పేరెన్నిక గల కవి అని , ఈయనను సంస్కృత సాహిత్యానికి ఆది కవిగా కూడా పిలుస్తారు అని, శ్లోకం అనే ప్రక్రియను వీరే కనుగొన్నారు అని, శ్రీరాముడు వంటి మహా పురుషుని జీవిత చరిత్రను మనవాళికి అందించిన మహాను బావుడిగా కొనియాడరు. రామాయణం యొక్క ముఖ్య ఉద్దేశం కుటుంబాలు సఖ్యత, సామరస్యంతో ఒక్కరినీ ఒక్కరూ. ఐక్యమత్యంతో జీవించాలని, తండ్రిని. కొడుకుగా రాముడు, అన్న కోసం వనవాసం వచ్చిన తమ్ముడుగా లక్ష్మణుడు ఇలా ప్రతి ఒక్కరూ రామాయణంలో పెద్దవారిని జీవించారని ఇదే స్ఫూర్తితో మనమందరం కూడా వారి వారి తల్లిదండ్రులను, సహోదరులను సహోదరీమణులను. ఉమ్మడి కుటుంబాలుగా జీవించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 156.50 లక్షల టన్నులు, ఏప్రిల్.2025 నుండి ఈరోజుకు 71.64 లక్షల టన్నులను ఉత్పత్తి చేయవలసి ఉండగా 72.43 లక్షల టన్నులను ఉత్పత్తి చేసి 79 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉన్నామని ఈ ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు సహకరించిన ఉద్యోగులకు అధికారులకు అలాగే యూనియన్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఏఐటియూసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహన్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంధి ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చదువును మించిన ఆస్తి లేదు

### మొవ్వ పూర్ణచంద్రరావు (ఎన్ఆర్ఐ)



పెనుమెత్స:ఎల్లో సింగం న్యూస్

సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని మొవ్వ పూర్ణ చంద్ర రావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పెనుమెత్స ఎంపీపీ స్కూల్, తాను ఉచితంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన ట్యూషన్ ను కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు బుక్స్ మరియు విద్యాసామగ్రిని అందించారు ఈ కార్యక్రమంలో మొవ్వ స్వరూప రాణి, డాక్టర్ మొవ్వ సుజన, ధర్మ సాగర్, దేవేన్ సాగర్, లేలా సారిక, మొవ్వ రాము, మొవ్వ విజయలక్ష్మి, స్కూల్ హెచ్ ఎం ఫణి కుమార్, వేణుగోపాలరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాగోలు కుమార్, ఆశ,అనూష,శ్రావణి,నాగరాజు, జీవన్ , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన చిరకాల అభిమాని విష్ణు



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆయన చిరకాల అభిమాని సూర్య విష్ణు మంగళవారం కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి పండ్ల బుట్ట అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# సరైన ప్లేసులో సరైన వ్యక్తిని కూర్చోబెడితే అభివృద్ధి సాధ్యపడుతుంది

**-అభివృద్ధి పనులు కోసం గత చైర్పర్సన్ ఒక్క అప్రూవల్ కూడా ఇవ్వలేదు**

**-మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

సరైన ప్లేసులో సరైన వ్యక్తిని అధికారంలో కూర్చోబెడితే మన ప్రాంతం, మన వార్డు, మన వీధి అభివృద్ధి జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరగాల్సిన సమావేశం నుంచి చైర్పర్సన్ బోను గౌరీశ్వరి వాకౌట్ చేసి వెళ్లిపోవడంతో మెజార్టీ కన్సిల్ సభ్యులు సూచించిన మేరకు చైర్ పర్సన్ గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకున్నారు. ఈ మేరకు సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ వాక్ అవుట్ చేయడంతో మున్సిపల్ రూల్స్ ప్రకారం సీనియర్ కౌన్సిల్ సభ్యులు సూచించిన మేరకు ఒక గంటపాటు చైర్మన్గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గత వైసిపి పాలన ఐదేళ్లలో మున్సిపల్ చైర్ పర్సన్ అభివృద్ధి పనులు కోసం ఒక్క అప్రూవ్ కూడా ఇవ్వలేదని, దీనివల్ల వార్డుల్లో అనేక సమస్యలు పేరుకు పోయాయని అన్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో ఒక గంటపాటు ఎన్నికైన చైర్పర్సన్ మంత్రి గంటపాటు ఎన్నికైన చైర్పర్సన్ మంత్రి ఉమామహేశ్వరి పట్టణంలో నాలుగు సీసీ రోడ్లు, 3 కాలువలు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల కోసం అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉమామహేశ్వరి చైర్పర్సన్ గా గంటపాటు కూర్చున్న వ్యవధిలో మున్సిపాలిటీకి 60 లక్షల రూపాయల అభివృద్ధి నిధులను తీసుకురావడంగర్వకారణంగాఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తి వాకౌట్ చేసి వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని, గత మూడు సమావేశాలకు పాత చైర్పర్సన్ బోను గౌరీశ్వరి ఇదే మాదిరి వాకౌట్ చేశారని, వైసిపి ప్రజా ప్రతినిధులకు ఇది అలవాటుగా మారిందని అన్నారు. వచ్చే సమావేశంలో కూడా ఆమె వాకౌట్ చేస్తే ఆ సమావేశంలో మంత్రి ఉమామహేశ్వరి చైర్పర్సన్ గా కొనసాగుతారని అన్నారు. మనం పార్వతీపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి తప్ప అడ్డుపడకూడదని, ఈ విషయాన్ని వైసిపి ప్రజాప్రతినిధులు గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు

## మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద మంగళవారమున మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పి%�డ%పి) కే.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిధులుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పి.పి) కే.వెంకటేశ్వర్లు,శాఖాధిపతులు, అధికారులు మరియు ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో పూలతో ఘనం గా నివాళులు అర్పించారు.అనంతరం ఈ సంధర్భముగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మన సంస్థ ఛైర్మన్. మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని తెలిపారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాషం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని తద్వారా మనతో పాటు మన కుటుంబాన్ని సమాజం యొక్క అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహిస్తామని తెలిపారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో డైరక్టర్ ఆపరేషన్స్




ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పి%డ%పి) కే.వెంకటేశ్వర్లు తో పాటు సిఎంఓఏఐ అధ్యక్షుడు టి.లక్ష్మిపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం( పర్సనల్) ఐఆర్ %డ% పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజే మురళీధర రావు, జిఎం(**€sY&&** ) ఎం.కనకయ్య, జిఎం(ఎఫ్%డ%ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, సెక్రెటరీ(సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జిఎం ( ఐ పిఎం) ఎం .శ్రీహరి, ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం( పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్ కార్యక్రమం లో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు “సమగ్ర ఆరోగ్య ప్రచార రథం” మరియు ర్యాలీ ల ద్వారా నిర్వహించారు. సూళ్లూరుపేట మండలం లోని వి ఎస్ ఆర్ కాలని, షార్ రోడ్, సాయి నగర్ ప్రదేశాలలో మరియు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది.‘సమగ్ర ఆరోగ్య ప్రచార రథం” మరియు ర్యాలీ ల ద్వారా నిర్వహించారు. సూళ్లూరుపేట మండలం లోని వి ఎస్ ఆర్ కాలని, షార్ రోడ్, సాయి నగర్ ప్రదేశాలలో మరియు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్, ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతున్నామని, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. షార్ రోడ్ ప్రాంతంల్లో ర్యాలీని కూడా నిర్వహించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతున్నామని, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. షార్ రోడ్ ప్రాంతంల్లో ర్యాలీని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యాలు కె. మంజుల, టి. నందిని, ఎ.యన్.యమ్ జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 500 మంది ప్రజలు పాల్గొన్నారు. చివరిగా సాయి నగర్ ఏరియాలలో 14 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన స్వగ్రామం ఇనుగుర్తి వాసులు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా మాజీ సర్పంచ్ జాటోత్ హరిచంద్, గుజ్జునూరి బాబూరావు,బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న,పెండ్లి మహేందర్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in